# రాయలనాటి కవితాజీవనము

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు

రాచరికము నెఱపఁబోవు రాజునకు—శ్రుతి సోచితములైన యన్ని కళలతోపాటు—యితరవిద్యలను సైతము పాఠ్యమైనంతవరకు నేర్వవలెను. అది రాజనీతి. కాని యొకటే విద్యయందు—అభినివేశము గూడ వానికిఁ గల్పింపరాదు. అట్లు కల్పించినచో నా రాజు తదభిజ్ఞులను మాత్రమే గౌరవించి, తక్కిన వారికి పుష్టికరింపఁడు. రాజాదరణము సున్నయైనపుడు ఆ చదువులు, కళలు, తట్టి కవుపులతోఁ త్వరలో గిట్టును. అటులగుట దేశక్షేమకరముగాదు. ఈ సంప్రదాయమునే విజయనగర రాజవంశములును అనుసరించినవి. కాని యీ రాజులు అన్నిటియందును అప్రతిములైన సూరులు. అందుచే వారన్ని విద్యల యందును జాడవలెనని పనిచేసిరి. సంగమ వంశమునకు వెలుఁగైన ప్రౌఢదేవరాయలు — సాహిత్యమంతటికి చతురుఁడో, సంగీతమంతటికి రసికుఁడు. అతఁడు వ్రాసిన 'గీత ప్రబంధము'లకు లెక్కలేదు. వీణపై నా రాజు 'చండీకా దేవి' నవరత్నములను వాయించునపుడు, వాని రాగతానములకు రాలుగుండెఁ గఱఁగెనట![1] కృష్ణరాయల సంగీతసరసత్వమునకు వల్లకులే పలికించెడివి, రామరాయలకు సంగీతమునందుఁ గల యభిరుచి, పాండిత్యము సామాన్యమైనది గాదు. వారి యంతఃపురములు సంగీత సాహిత్యములం దంటవేసి, శిష్యప్రశిష్యరాండ్రను తయారుచేసినవి. శిలలయందు గూడ సప్తస్వరములను పలికించుటకై చేకొనిన జాతియది.

విద్యానగరరాజులు వట్టి రసికులేగాక, కలముబట్టిన కవులుగూడ. బుక్కభూపతి విద్యారణ్యుల పర్యవేక్షణలో వేదభాష్యములు వ్రాయించిన మహోపకారి. ప్రౌఢదేవరాయలు కన్నడ సంస్కృతములలో వన్నెగల రచనలు చేసినవాఁడు. కృష్ణరాయల పాండితీప్రౌఢిమ తెలియనివాఁడు తెలుగువాఁడు కాదనవలె. ఆయనకు అరవముగూడ వచ్చును. అళియ రామరాయలు [illegible] గ్రంథములు వ్రాసెనో! లేదో! మనకుఁ దెలియదు. ఆ 'నానా కళా పారీణుఁడు' వ్రాసిన గ్రంథములు తళ్ళికోట కల్లోలములో— 'మల్లెపట్టిన చేమంతి' మాడి పోయెనో! లేక నిరంతరము బహమనీ సుల్తానులతోడి రణములలో నా 'కోదండరామునకు' గ్రంథరచనకు గావలసిన శాంతి దొరుకలేదో! అతని తమ్ముఁడు తిరుమలేంద్రుఁడు మాత్రము, వ్యాఖ్యాతగా మనకు మిగిలినాఁడు. ఆయన 'గీతగోవిందము'పై వ్రాసిన 'శ్రుతిరంజని' వ్యాఖ్య రామాంకితమై వ్రాతప్రతులలో 'తీరని నిద్ర' ననుభవింపుచున్నది. సాళువతిమ్మరుసు 'అగస్త్యకృతి'యగు 'బాలభారతము'ను వ్యాఖ్యానించినవాఁడు. కవులెవ్వరైన కృష్ణరాయల దర్శనమునకు వచ్చినచో, మొదట, మహామంత్రులను జూచెదువారట! తిమ్మరుసు 'కవితాప్రియుఁడు' గానిచో—కేవలము అర్థ కారములో—నంతమొందిని ఆకర్షించి యుండఁడు గదా! మహామంత్రుల మేనల్లుఁడు నాదిండ్ల గోపన్న సమరములందేగాక సాహిత్యమందును దండనాథుఁడే. అతని 'ప్రబోధచంద్రోదయ' వ్యాఖ్య ప్రసిద్ధమైనది. 'కృష్ణార్జున సంవాదము' గోపమంత్రి వ్రాసిన యొక స్వతంత్రకావ్యము. అళియ రామరాయల చెల్లెలికొడుకు—'సిద్ధిరాజు తిమ్మరాజు' 'పరమయోగి విలాసము'ను గూర్చెనట! ఈ రీతిగ విద్యానగరమునందలి రాచవారును, వారి యాశ్రితులును సారస్వత నిష్ణాతులు. సంగీతప్రియులు. అగుటచే వారును, వారి యనుయాయులును కళాకారులను, విద్వాంసులను గౌరవించిరి. 'సచివగుణసనాథుఁ డైన' నాదెన సోమనాథుఁడు బుక్కరాయల

---

1. నిరత ప్రపంచదేవీ, నిరచితనవరత్న ఖచిత వీణానాద
స్ఫురణాద్రీకృత మణిగృహాసం, చరణా! (వామన పురాణము)

ఆస్థానమందుండిన యుద్భవశాలి. ఆ భూపతి ఆకవికై ఆనేకాగ్రహారములు ధారవోసెను. కాలము 'శీత కన్ను' వేసి ఆ మహాకవి గ్రంథములు నశించిపోయినవి. కాకున్నచో నాచన సోముని కవితలతో సంగములకింకెంత సొగసు చెలరేగెడిదో!! ప్రౌఢదేవరాయలుగూడ ఆంధ్రకవుల నమితముగ ప్రేమించెను. అతడు తన 'ముత్యాలశాల' న కవిసార్వభౌమునకు జేసిన కనకాభిషేకము ఆంధ్ర సాహిత్యమునకే చేసిన కనకాభిషేకము. విద్యానగరమును పాలించిన 'సంగములు' కన్నడిగలని మనమీనాఁడు చెప్పుకొనుచున్నాముగాని వారి 'విద్యారత్న' భావముల నెఱుఁగరు. ఆ జనులను లోనున్నది వైదికాభిమానమెక్కడో. బుక్క మహీపతి కాలమునాటికే మన తిక్కన వారి కారాధ్యదైవము. వారి యంతఃపురములందలి పెలుతులునైతము తెలుఁగు భారతమును జదివి 'తిక్కన మహాకవి'ని గర్వపడువారు. [1]శ్రీనాథుఁడు గౌడడిండిముని కంచుఢక్కను బగులగొట్టించినపుడు ప్రౌఢదేవరాయలు 'నీవు తెనుఁగు వాడివి. నీ చదువు చదువుగాదు. పొమ్మ'నలేదు. 'విద్వజ్జన శ్లాఘితుఁ'డగు నా రాజు సహృదయుఁడై శ్రీనాథుని జయమును, వైదికజాతికే కలిగిన జయముగ నిర్ణయించికొనెను. ఈ కల్యాణ గుణములన్నియు నేర్పున, నేర్చికొనుమన్న ఘనుండు మనవాఁడే. ఈ విషయమున నేనొక తెనుగువానిమాత్రమే ప్రశస్తి చూపుటలేదు. అన్ని భాషలుగూడ లోకోద్ధారకమగు నీ ప్రయత్నమును పంచాయముచేసికొని పనిచేయుచున్నవి. ఈ గుణాదేశము కడచు, స్వభాషా నష్టమునకే కారణమైనది; అగుచున్నది. ఇతర భాషలలోని మెఱుగులనుగూడ హర్షించు గుణపక్షపాతము కొఱవడినవానిని స్వభాషా తత్త్వమును గమనించినవానిగా ఒప్పుకొను ధైర్యము నాకులేదు.

విద్యారణ్యుల నుండివచ్చిన యీ మర్యాదను తర్వాతి తెనుగురాజులుగూడ ఎంతయో గౌరవించిరి. రాయలు తెనుగుకవులను పోషించినట్లే, కన్నడకవులను పోషించెను. ఆతని కాలమున నాయక శ్రీ సమాశ్రిత పదమలరినది సంస్కృత విద్వాంసులేగాదు, ఆందోళికలను మెట్టినది అఱవకవులుగూడ. పెనుగొండ నేలిన శ్రీ రంగరాజుకొలువున కన్నడిగలతోఁబాటు, ద్రావిడులు నుండిరి. చంద్రగిరి నేలిన వెంకట వెంకటపతి యాస్థానము తమిళకవులకుఁ పట్టుపట్టు నుండెను. ప్రత్యేకముగ నాంధ్రభాషను ప్రేమించిన రాయలు తన 'ఆముక్తమాల్యద'లో తన్ను 'కన్నడరాయ'డనియే సంబోధించికొన్నాడు. కాని యీ పదము 'ముద్రానికాదని' యెంచి, దానిని వాడినందులకై తన నోటిని గడిగికొనలేదు. ఆ సంబోధన మాత్రము చేసికొన్నాడని రాయలను నిందించి మనమీనాఁడు తెనుఁగుకొండాను పట్టికొని తెగపద్యాలు వెట్టినా మనకొనఁడు. ఆంధ్రభాషను అతనికంటె గొప్పగా సుద్ధరించినట్లగునా! ఆయిటి పటాటోప మేమియులేక నిష్కళముగ కార్యమును సాధించిన శ్రీరాయలువారు. కార్యమేమియు చేయక గావుకేకలతో కాలమును గడ్డుపరచువారము మనము. మనకు వారికిఁ పోలిక యెక్కడ? నాగలోకమెక్కడ — నక్కయెక్కడ! 'దేశభాషలందుఁ దెలుఁగులెస్స!' యని రాయలనెను. అనోటితోనే యాతఁడు 'తమిళ్ తంగం' అనికూడ పలికెను. ఈ విషయము మనకుఁ దెలియదు. తెలిసికొనదలసిన యవసరమున్నదని మనమనుకొనుటలేదు. ఇట్టి వెర్రియావేశమే నేఁడు తమిళులనుగూడ బాగుగా నూపుచున్నది, సంస్కృత భాషాద్వేషము, ఆర్య ద్రావిడవాదము, హిందీద్వేషము మొదలగు వెర్రితలలతో, వికటతాండవము చేయుచున్నది. ఈ వసుమ నెవరో-ప్రత్యేకముగ మహత్యించి 'కంబరామాయణము'ను కాల్చివేసిరట. దానితో నార్యసంస్కృతి మరల లేవక చచ్చిపోయెనని ఆ ఘనుని నమ్మిక. ఒకసారి తెలంగాణమున గ్రామోలు-ఉపన్యాసమునకు వెళ్ళితిని. అచట నొక యాంధ్రమహాకవి 'తెనుగులు కాని వారందరు నీచులని, భ్రష్టుల'ని, తాను నేర్చిన తిట్టులన్నియు నేకరువుపెట్టెను. ఆ సభలోఁ గూర్చుండుటకు నాకసహ్యమైనది. ఆయన

---

1. తిక్కయజ్వక వేస్వాక్తిః కౌముదీవకలానిధేః,
సత్త్వస్త్రైః కవిభిస్స్వైరం చకోరైరివ సేవ్యతే. (గంగాదేవి)

తక్కువవాఁడు గాఁడు. ఆంధ్రమున కుమారు-గొంకుబండ్లకు నిండు పుస్తకములు వ్రాసినాఁడు. మన మెటువంటివారి నిట్లు నిందించినచో వారు మనలను దూషింతురని యీ సాహితీవేత్త యభిప్రాయమా! రాలతోఁ గొట్టిన వారి నెవ్వరును బూలతో రువ్వరుగదా! ఈ పనులు, కన్నడిగలుగూడ నీ సాంప్రదాయమును పట్టుకొను చున్నారు. ఇవియన్నియు రాజకీయవాదులను జూచి, సాహిత్యకారులు పట్టుకొనుచున్న వాతలు.

కేవలము రాజులు మొదలైనవారేగాక గ్రామకరణాలుగూడ తోఁచినవారి నాదరించి, గౌరవించిన రోజులవి. రాయల బలఁగమునకు సంగీతము నేర్పు బండారం లక్ష్మీనారాయణ భామకవి పంచతంత్రమును కృతినొందిన సహన శీలి. మనము వినెడి యీనాటి కథలలో 'వాకిటికావలి తిమ్మఁడొకఁ డున్నాఁడని మనకుఁ దెలియును. తీరికైనప్పుడెల్ల ఆస్థానదిగ్గజములు పెద్దలైన మహాకవులు వానియింటఁ జేరెడువారట! ఒకానొకసారి భట్టుమూర్తి 'మాధవుఁడ'ను తన శిష్యునితోఁగూడ వీధిలోఁ బోవుచు, వెటకారముగా,

'వాకిట కావలితిమ్మని
వాకిటి కవిలోటి మాధవా! కటిలోటే?'

అని ప్రశ్నించెను. ఆ సమయమున కక్కడ పెద్దనామాత్యులున్నారు. హనుమంతుని యెదుట కుప్పిగంతులు వేయుటయా! వారు వెంటనే—

'ప్రాకృత సంస్కృతభాషా
స్వీకృత కుకవిజనాంగ మస్తాతతికా
వాకిటి కావలితిమ్మని
వాకిటి కవిలోటి మాధవా! కటికోటే'

అని సమాధానమును, రామరాజభూషణుని చెంపపై వాయించినారట! ఇట్టివే కొన్ని ప్రసంగములు— తెలుగు నేలలోఁ బ్రచారమున నున్నవి. కాని యీ కథలన్నియు—కొన్ని కుంటిగావచ్చును గాని, పూర్తిగాఁ గల్లలేనివి మాత్రముగావు. ఆ 'వాకిటి కావలితిమ్మఁడు' కృతికర్తయు, కృతిభర్తయునై యుండునని నా యనుమానము. ఆనాఁడు 'ద్వారపాలకుఁ డనగా—వాఁడొక సామంతరాజు.

నాటిరాజులు—అనఁగా జనులు—ప్రేమించిన వారు కవులనేగాదు. ఏ విద్యయందుఁ బేరు మోసినను, వానిని వారు పూమాలవలె నెత్తిపైఁ బెట్టుకొన్నారు. రాయలకాలమున 'బొమ్మలాట కొల్లఁడు' ఒకఁడు. వాఁడు తోలుబొమ్మల నాడించుటలో మొనగాఁడు. రాయలు వానికొక యగ్రహారము నొసఁగినాఁడు. అళియరామునికాలమున 'సంగల కొండోజకి' శుక్రవారపేట బెట్టెనది. వాఁడు 'గడ్డకలస' మందు ఆయనను మెప్పించినాఁడట! మహాకవులనువారు సామంతులనుగాఁ జేసికొని యాదరించిరి. రాయలు రాజ్యమేలుచున్నప్పుడు, ఒక దారిదోపిడిఁ గాఁడుండెను. వానిశక్తిని కృష్ణరాయఁడు గమనించి, మంచి మార్గమునకుఁ ద్రిప్పి, మండలాధిపతిని గావించినాఁడు. దానితో నాదోపిడి గాఁడు మహావీరుఁడై, రాయల యుద్ధమున రామునికిఁ బట్టపడెను. మల్లు రానాఁడు మఱగాపిలంచిరి. దమ్మరులు మాన్యములలో నమ్మక భుజించిరి. మొసళ్ళను బట్టువారు భూమిపుత్రిలందిరి. నాట్యకత్తెల కోవారు యింట్లలో స్వర్గమునే సృష్టింపఁ బడెను. తమ సామ్రాజ్యమునందు సముజ్జ్వల గుణవిశక్తి చేగాని రాజ్యకాంక్షమున నిపచారించిగి కోరుకున్నచో, దాని నా రాజులు గొప్ప యవమానముగ నెంచెడివారు. సామ్రాజ్యేతరులకు బాహిరముగ నున్నవారి విషయమునగూడ వారంతే. గజపతులకడనొక మంత్రియుండెను. అతనిపేరు రామయామాత్యుఁడు. ఆయనయూ తిమ్మరుసంతటి సమర్థుఁడు. తిమ్మరుసునకు విద్యానగరముపై నెంతప్రేమో, రామయామాత్యునకుఁ గటకముపై నభిమానమంత. వారిద్దరకును జాణక్య రాక్షసులవలె నెగ్గుసిగ్గుయుక్తులు నడచినవి. గజపతుల కొలువులో నీ మంత్ర్య రాయలకుఁ జిక్కినాఁడు. కృష్ణరాయఁడు గజపతుల మంత్రిని జంపఁదలచెను. కాని, తిమ్మరుసు రాయల నాపని జేయనిచ్చినవాఁడు గాఁడు. రామయామాత్యుని కొలఁది దినములలో బోధించి, విద్యానగరమున సచివునిగా నొనరించెను. ఈ రామయుల కాలఁపు చేసినవాఁడైన మహామంత్రి. రామరాయల కడనుండిన నట్టువ రొజ్జ 'బయకారి' నామము పొందిన మాన్యము లకు లెక్కలేదు. రాయలకాలమున బ్రసిద్ధమగు లక్ష్మీనరసింహ శిల్పమునొక బ్రాహ్మణుఁడు

చెక్కినాఁడు.[1] అతనికి రాయలు 'హాము రాంతోళ్ కోడు'లను చెల్లించెను. నేటికి నా శిల్పము — తిల్లకోటయందునను విలపించుచు, పాడువాడిన మంటపములోనిలచి, యౌవ్వనమును యేడ్చుచున్నది.

దక్షిణమున వెంకటాచార్యుడు 'రాలకుఁ ప్రాణమిచ్చిన' శిల్పి. అతని వంశమువారు విద్యానగరమున పొందిన గౌరవములకు మితి లేదు. విద్యలయందుఁ జాతుర్యము చెప్పించుటకు ఆ రాజులొక్క చక్కని యొసాయమును వెదకియుండిరి. వారి కుటుంబములకు మాన్యములు, అగ్రహారములు ఇచ్చుటవాడుక. అందుచే నా కుటుంబముల వారికిఁ గొఱతయుండలేదు. నిరంతరము తమ కులవృత్తులలోఁ గౌశల్యమును సంపాదించికొనుటకే వారు శ్రమించెడువారు. పైగా నొకవిద్య కులక్రమాగతమై యుండుటచే, దాని మెలకువలు వాని రక్తముననే ఇమిడి యుండును. చిన్నతనమునుండియుఁ దన చుట్టుప్రక్కల నా యావిద్యనే జూచుచుండును. అందుచేఁ గొన్ని విషయములు వానికిఁ జెప్పకయే వచ్చును. నేఁడంతయు-నన్ని విద్యలకు నట్లు కావు. అనుటచే నే విద్యయు సులభముగ నే వచ్చుట. లేపాక్షిని గురించి మనలోఁ జాల మంది వినియుందురు. అచ్చట నాలుపలకుల స్తంభములు నాట్యమాడును. ఆ ద్వారము లందలి యొవ్వరలు ప్రతిక పోయెదరు వారి కంటె బాగుగా నర్తించును. ఆ నాట్యకత్తెల కడ గంటెవాపులు మనసున్నవానినెల్ల మురుల గొల్పును. ఏ శిల్పి వానిని చెక్కెనోగాని, వారి యుక్తిదంచములలో', సరస్వతి పీఠ పలికి యుండవలెను. వారా పాషాణములను చెక్కలేదు. ఆ శిలాంగనలకు చక్కిలిగింతలు పెట్టి మేలుకొల్పిరి. లేపాక్షి-అదియొక స్వప్నలోకము. ఆ కోనెలలో నొక స్తంభమున్నది. దాని క్రింది భాగము నెన్నెన్నటివరకు భూమిని తాకెడిది గాదు. ఈ నడుమ పెద్దపరీక్షకులు 'స్కాటైన' యొక యింజనీరు దక్కనికి వచ్చినాఁడు. వానికా స్తంభములలోని చమత్కార మర్థము గాలేదు. ఏ విషయమునుగూడ 'అర్థము గాలేదని-పట్టి పలికిలు 'స్కాటైన'-ప్రభువుఁ డెట్ట దూరదా! వాఁడు మెత్తగాని స్తంభము కిందకొక కైపుఁ గొట్టినాఁడు. వెంటనే-యా వైపు కంబము నేలకు జరిగినది. ఏమిచేయుదము! అతఁడు విద్యాధికుఁడైన యింజనీరుడు! దాని సాధక బాధకము లాయనకుఁ దెలియవలయును.

కేవలము కళాకారులనే గాక జనులభక్తి ప్రపత్తుల కాశ్రయులైన మతాచార్యులనుగూడ నా రాజులు మాన్యులుగఁ జూచిరి. ఈ సంప్రదాయమున రాజకీయ చాతుర్యముగూడ గర్భితమై యుండెను. కృష్ణరాయల యాస్థానమున వ్యాసరాయలు విద్యాధికారి. వారెంతటి ధర్మనిష్ఠలో నంతటి పండితులు. ద్వైతవేదాంతమును ప్రతిపాదించిన త్రిమూర్తులలో వారొకరట.[2] వారు వ్రాసిన గ్రంథములు అసామాన్య పాండిత్య స్ఫోరకములు.[3] రాయలు విశిష్టాద్వైతియైనను, వ్యాసరాయలపై నాతనికి బ్రహ్మాండమగు [illegible]. వారి యాజ్ఞను దలదాల్చియే కృష్ణరాయఁడు 'సకల కథాసారసంగ్రహము'ను సంస్కృతమున వ్రాసెనట![4] ఒకసారి రాయలకాలమున 'కుహూయోగము' ప్రాప్తించెను. ఆవేళ రాజులకు బహుకష్టదాయకమైనది. అట్టి దుష్కాలమున వ్యాసరాయలు విద్యానగర సింహాసన మధిష్ఠించి, కన్నడరాయని కా కీడ దొలగించినారు. వారు రాజ్యమేలినది, మూడుముక్కాలు గడియ. ఆయింతకాలమున కేతికివచ్చినట్లు దానములు చేసినారు. ఆయన పుణ్యాహ యని, యా బ్రాహ్మణవంశములు అగ్రహారములను నెన్నటి వరకు ననుభవించుచుండెను. కృష్ణరాయఁ డాత

---

1 E. Indica Vo I Page. 399

2. శ్రీమద్వ్యాస కల్పవృక్షశ్చ టీకాచార్యస్తు ధేనవః,
చింతామణిస్తు వ్యాసార్యః మునిత్రయము దాహృతమ్. (శ్రీమధ్వాచార్యులు)

3. 'తాత్పర్యచంద్రిక, న్యాయామృతము, తర్కతాండవము' మొదలైనవి.

4. ఉత్సాహం మనువిత్యె సత్వురకథ శ్రీవ్యాసతీర్థోమునిః
పర్యాలోచ్య పురాణశాస్త్ర వివిధామ్నాయేతిహాసాదికన్,
లబ్ధ్వా సత్కథాహారః పశుపతేస్సాంబం నిరూపాధికమ్
క్షిప్తం కీర్త్యా సర్వదేశ్యసదృశ మహ్యం ముదాద స్తవాన్. (రాయలు)

నికి స్వర్ణాభిషేకమును గూడఁ జేసినాఁడు. వ్యాసరాయల గురువు శ్రీపాదరాయలు. వారికి సాళ్వనరసింహుఁడు కనకాభిషేక మొనరించెను. సాళ్వనరసింహునకు సంక్రమించిన బ్రహ్మహత్యాదోషమును వారు తొలగించిరట! [1] రామరాయల కాలమున 'విజయీంద్రుఁడు'ను రెండవ వెంకటపతి కాలమున 'సుధీంద్రుఁడు'ను ఆ మర్యాదలనే యందిరి. విద్యానగర కాలమున వీరశైవమతములు మూఁడుండెనని. ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి మతములని వాని పేరులు. వానిలో నొకటి 'శ్రీశైల'మందుండెడిది. సంగములు పరిపాలించినవాఁడు, వాని యదృష్టము మూఁడు పూవు లాఱుకాయలు. రాయల యాస్థానమున తాతాచార్యుఁ డొక మహావ్యక్తి. దొడ్డయాచార్యుఁడుగూడ తాతయ్య యంతటి మనుష్యుఁడే. పుష్టిమార్గమును ప్రబోధించిన వల్లభాచార్యుఁడును, బెంగాలు దేశమున ప్రేమభక్తిని ప్రచారము చేసిన చైతన్యుఁడును 'సమరాంగణసార్వభౌమ'ుని యాస్థానమును దర్శించిరి.

కృష్ణరాయల యంతఃపురమునకు సంగీతాచార్యుఁడు బండారం లక్ష్మీనారాయణుఁడు. రాయల యానతితో నాతఁడు 'శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరము'ను వ్యాఖ్యానించెను. దాని కతఁడు 'సంగీత సూర్యోదయ' మని పేరు పెట్టినాఁడు. లక్ష్మీనారాయణ ''పంపాక్షేత్ర విఠలేశ్వర కృపాదృష్టిప్రభామండితమైన'' యానాటివిద్యానగరమును 'ధరణీధమ్మిల్లమాణిక్య'మని పొగడెను. 'రాయల వైష్ణవమత స్వీకరణముతో' నీ శ్లోకమున, పంపాపతితోఁ బాటుగూడ విఠలేశ్వరుఁడు భాగస్వామి యైనాఁడు. లొల్ల లక్ష్మీధరుఁడు మఱియొక శాస్త్రజ్ఞుఁడు, అతఁడు కృష్ణరాయల దానవీరతను—

శ్రీకృష్ణక్షితిపాల దత్తమణిభి
ర్విద్వత్కవీనాం గృహాః
నానారత్నవిచిత్ర కుట్టిమభువో
రత్నాకరత్వం గతాః,
అర్థిః కేవలవారి పూరనిలయ
స్సంభావ్యతే సజ్జనైః
అంభోధిర్జలధిః పయోధిరుదధి
ర్వారాం నిధి ర్వారిధిః.

అని పొగడెను. రాయలు సముద్రమందున్న రత్నములన్నియు — అడిగిన వారి కడిగినట్లుగ — దానమిచ్చివేసెనట! అందుచే సముద్రమునందిక మిగిలినది నీరును, దానిలోని యుప్పుమాత్రమే నట! ఉత్ప్రేక్షలందు సంస్కృత కవులకు తక్కిన వారందఱు బలాదూరు. లక్ష్మీధరుఁడు 'శివానందలహరి'ని వ్రాసినాఁడు. 'దైవజ్ఞ చింతామణి' యితఁడు వ్రాసిన గొప్ప వైజ్ఞానిక గ్రంథము. ఇంకను రాయలను గురించి యనేక చాటువులు సంస్కృతమం దున్నవి. ఈ క్రింది శ్లోకమునందున్న శిల్పమును జిత్తగింపుఁడు.

హీరాగ్రేసర! కృష్ణరాయనృపతే!
త్వద్వైరికాంతావనే
ధావంత్యః కుచయోర్నభోమలతికా
హ్యాహారగిలాభృతః
ప్రొత్తుంగాకోక మహీధపన్నగకుకా
దుంఘంతి వక్త్రేందునా
మధ్యేనాఽపి కచేనకంకణలస
ద్వైడూర్యరత్నైరపి.

ఇంతటి చక్కని శిల్పము గాడిగిన కావ్యము అరుదుగ నుండియుండదని నాతలఁపు. ఎవఁడో మహాకవి నిలుకడగఁ గూర్చొని అందందుఁ బొగడుచున్న కవితావస్తువులనెల్ల నొకచోటఁ జేర్చికొని వ్రాసినాఁడు. ఇంత శిల్పము మాత్రుగ చెప్పనికిని దొర్లదేమో యనుకొందును. ఈ క్రింది శ్లోకము మాత్రము నూటికి నూఱుపాళ్లు—అతుకబొత్వమే.

భోభో భూధవ! భూరివిక్రమ! భవ
ద్ధాటీషు విద్యాధరై
ర్నిస్సాణేషు ధణం ధణం ధణ ధణం
ధాణం ధణం ధ్వానిషు,

1. శ్రీమద్వీరనృసింహరాజనృపతేర్భూదేవహత్యావ్యథాం
మాకృత్య తదర్పితోజ్జ్వల మహాసింహాసనే సంస్థితః.
విద్వద్వ్యోఽస్మద్విజయీంద్రయోగీ, విద్యాసుధీంద్రాఖ్యయతుల స్వభావః
రత్నాభిషేకం కిల రామరాజాత్, ప్రాప్యాగ్ర లక్ష్మీసకృతాఽగ్రహారాన్.
(రాఘవేంద్ర విజయము)
కర్ణాటక్షోణిపాల ప్రతిపదరచితాఽనేక రత్నాభిషేక। (గురుగుణ స్తవము)

త్వత్కృత్త ప్రతిమల్ల వీరవరణే
దేవాంగ నానాముఖాత్
నృత్తైర్భ్యో ధిమి ధిమ్మి ధింధిమి ధిమిం
ధింధిం ధిమిం ధిం కృతిః.

అనుకరణ శబ్దములకు సాధారణముగ 'దడబడ' లెంత యుక్కువో, అర్థస్పష్టియంత తక్కువ. అందులోను మనకవి - భట్రాజుల దగ్గర - బాగా దయారైనట్లున్నాడు. రాయలయాముక్తమాల్యదలో నీ పద్యమున్నది.

సీ. సనకాదిదివిజ మస్కరిశాల గోష్ఠిచం
దనపుండ్రవల్లికల్లాళ్ళ నాకి,
జలవిహారావహాహాహూహువుల దండియలతంత్రి
ప్రవ్వసింగిణులుగాఁ దిరిదిరిగి,
సప్తకృత విపంచ్యాఘ్రవాలు కాలింగ
సమితి మువ్వెలకాళ్ళఁ జమరిచమరి,
సంభో ప్రధానాప్సరః పృథుగోజస్తం
ధంబు లెవ్వుటఁ గన్నఁ బెట్టిపెట్టి,
గీ॥ తిరుగు హరిపురి సురతరు సురల మఱఁగి
బహుళహుళహుళిధరిత కల్పగనగగ
నగరపురవర పరిబృఢజనన యవన
పృతనభవదసి నసిఁజగి కృష్ణరాయ!
(ఆ. మా. 1-41)

గీతపద్యమునందున్న పాదములన్నియు యుద్ధములందు మ్రోగుతిప్పెటలవలె - 'బహుళ హుళహుళి' తో నడచినవి. ఇట్టిదే సంస్కృతమున

హిరాగేసర! కృష్ణరాయ!
ధవళాకృత్తాం రణ ప్రాంగణే
ప్రౌఢాః కేచన పారశీకపతయః
ప్రాప్తాః పురీమామకీం,
కిరు తేలిసురా, వలబ్బిసిసుర
త్రాణేతి, శబ్యాంపున
ర్బిభ్రతి, ప్రణతాః సలామితి
సురాణ స్త్వేరాసనాం కుర్వతే.

అని యున్నది. పై రెంటిలో దేనినొరవడిగ నుంచికొని యేది వ్రాయఁబడినదో చెప్పుట కష్టము. కాని, యీ రెంటికి సంబంధమున్నదనుట మాత్రము విస్పష్టము. రాయలకల్పనకు మూలపదార్థమును గీర్వాణకవియే యొసఁగి యుండునని నా యూహ.

కృష్ణరాయలకాలమున మఱియొక ప్రసిద్ధ సంగీత విద్వాంసుఁ డుండినాఁడు. అతనిపేరు 'పురందరవిఠలుఁడు.' 'రాగమంజరి' 'షడ్భాగచంద్రోదయము', 'నాట్యనిర్ణయము' మొదలైనవి అతఁడు వ్రాసిన గ్రంథములు. అతనికి దక్షిణాపథము నెక్కుడను అదనము దొరుకక ఉత్తరాపథమునకుఁ బోయెనట! పుండరీకవిఠలుఁడే 'తాన్సేను'నకు విద్యాగురువని యొక వదంతి. సాహిత్యకారులలో సంగీతపాల నృసింహ కవికి రాజాదరణము లభింపలేదని యొక గాథ. అతఁడు తన గ్రంథమును రంగనాథునకు కృతి నిచ్చుచుఁ 'బ్రభురాద్యుల సేవ్యాఁడు ప్రస్తుతింప అని' తన కడుపుమంటను వెళ్ళబోసికొన్నాఁడు. అతనికి రాయల యాదరము దొరకనియుకి పెద్దనామాత్యుఁ డేమాత్రము కారణమనట. నిజము దేవుఁ డెఱుఁగును. రాజ సాధించియును అచ్యుతరాయలకు ఆదర పాత్రమైన గీర్వాణకవి. అతఁడు నాగమాంబ సుతుని సమకాలికుఁడు. మరి రాయలపై నేకని కావ్యమేల వ్రాయలేదో! లేక వ్రాసె కాల గర్భమున కలసిపోయెనో! చెప్పలేము. రాయల యాదరమందిన వారందరు నాయనపై కావ్యము వ్రాయవలెనను నియమముగూడ లేదు గదా! అంతటి ధూర్జటి కృష్ణరాయలపై నేమి వ్రాసినాఁడు? ఇంతకును మన కానాటిచరిత్ర చక్కఁగాఁ దెలియదు. కనుక నీ బావి ద్రవ్యకాలుఁడి, క్రొత్త క్రొత్త శేతాళములు బయలు పడునంతే.

అంద తెలంగిన ముష్టిగజములేగాక - అనాడు మఱికొన్ని యేనుఁగులుగూడ నుండెడివి. వానిలో 'తాళ్లపాక తిమ్మన' యొకఁడు. ఇతనికి 'కవిశ్వర దిగ్దంతి' యను బిరుదుండెనట! వ్రాసిన కావ్యమేమియు లేకుండుటచే యీ యేనుఁగెంతవాఁడో మనకుఁ దెలియదు. ఇతనికిఁ గవిగాకుండెను 'చదరంగపాటగాఁడు'గా వచ్చిన ఘనత పెద్దదని తోఁచుచున్నది. ఇతఁడును, రాయలును, చదరంగ మాడునప్పుడు, రాయ లితని నొంటిగా గెల్వలేక, నాల్గుకాలంటి సామంతులను తోడఁదెచ్చికొనునట! అందఱుచేరి వేయుయెత్తుల నన్నిటిని యీ కవిపెద్దయొక్కఁడే ఖండించువాఁడు. అంతటి 'మతిమంతు' డీతఁడు. ఇతనికి 'కొప్పోలు' అగ్రహారము - సారస్వతమునకో, చదరంగపు నేర్పునకో మనకుఁ దెలియదు. రాయలకీతఁడు అష్టమంత్రులలో నొకఁడై యుండును.

బొమ్మదెర్ల తిమ్మనకవి యొక్కగూడ నాక గున్నదేమను. ఇతఁడు 'కవిలోక నాయకుఁడ'ట! రాయలకాలమున చేయబోసిన మఱియొక సాహితీతపస్వి చింతలపూడి యెల్లయ్య. ఇతని కావ్యము 'రాధామాధవము'![1] 'అచ్యుతాంక సంభవుఁడైన' రాయలతనికి అందోళికాది మర్యాదలు సల్పించినాఁడు. ఆయన యెల్లయ కవిని 'రాధామాధవకవి' యనియే పిల్చెను వాఁడట. అచ్యుతరాయల యాస్థానమందును నిలిచుండి, 'తారక బ్రహ్మరాజీయము'ను వ్రాసినాఁడు. వేదాంతము యెల్లయకు వయసు నేర్పిన విద్య.

కృష్ణరాయల సందర్శనమున కితఁడు వచ్చినప్పుడు పెద్ద నామాత్యు లితని చెద్దగాఁ పరీక్షించినారు. 'నగను, తొగను, తగను, వగను' అను నీ పదములను పాదాదియందుఁ జేర్చి పద్యమల్లు మన్నారట! ఎల్లయ యాశువు మొదలిడెను. కొందఱ యాశువులు, కూనూరు పాకబండికలె కూఁతలయేగాని, పుష్పితమైన యర్థ సంపత్తి పూర్ణానుస్వారము. ఎల్లయకవిత యట్లుకాదు. స్వయముగా నతఁడు రసికుఁడు. అందుచే నాతని పూరణములు ఆనందకరములుగ నున్నవి. ఎల్లయ్యను అల్లసాని పెద్దన సమస్యా పూరణమున మూఁడు పురాణములను ముచ్చట్లు జెట్టించెను. రాధామాధవుని కవిత్వము లలిత పేశలమైనది. అధర కొంకణ లు వగల కన్నెలల వెలువునకు సౌరభము గలిగినట్లు.

సాళువనరసరాయని కాలమునుండియు తాళ్ళపాకవారు మహాప్రసిద్ధులు. అన్నమాచార్యులవారి రచనలు సాహిత్యదృష్టితోఁ జను, సంగీత సంప్రదాయ దృష్టితోఁ జను చాలవెలఁ గలవి. రాయలనాటి కవులేమి, ఆటుతరువాతి వారేమి పెదచిన్న వ్రాయసగాండ్రేమి, అన్నమాచార్యుని పదభావ సంపదయును - 'ముద్రయదా' లేకుండ దోచినవారే. ఇక 'పదకవితాపితామహు'ని సంగీతముపై మనకు శ్రద్ధయేలేదు. తొణ్ణగ్గడగా తెనుగువారికిఁ బట్టిన చెముళ్ళగము - సంగీతముపై యుపేక్ష. కడకు మన సంగీతాదరమెంతవరకువచ్చిన దనఁగా పెద్దన యొకపాటను పాడినపుడు, అప్పుడుగ సాహిత్య దృష్టితోనే జానుమనంత వరకు వచ్చినది. మనము సంగీతమునుజార విడచుకొలఁదియు - అరవలు దానిని - స్వాధీకరించి పోషించిరి. వారు నేర్చుకొను చున్నారేమని మనమంట. తెనుఁగు దేశమునం దెక్కడఁ జూచినను సాధారణముగ నాటకసభలేగాని, 'సంగీత కచ్చేరీలు' జరుగవు. ఒకవేళ, కర్మము కలిగించి యెక్కడైన జరిగినను, యే సినిమాపాటగాఁడో, 'త్యాగరాజుల వారి' యంతటి మనుష్యుఁడై కూర్చొనును. ఈ నడుమ - ఆంధ్రదేశమున - నొకచోట 'సినిమాపాటగాని'తో సంగీత కచ్చేరి చేయించి, రెండువేలు ముట్టఁ జెప్పిరట. వాఁడేమి పాడెనో - వీరేమి వినిరో! అది 'చిదంబర రహస్యము.'

నాటశాస్త్రపాకవులను గురించి తెనాలి రామకృష్ణుని పేరిట నీ పద్యమున్నది.

క. చిన్నన్న ద్విపద కెఱుగును  
పన్నుగఁ దెనతిసమలయ్యఁ బదమున కెఱుగున్  
మిన్నంది - మెర నెవరసిం  
గన్న కవిత్వంబు పద్యగద్యశ్రేణిన్—

ఈ పద్యమునందలి 'నరసింగన్న' యే 'సంకుసాలనృసింహ' కవియని - వేటూరి ప్రభాకర శాస్త్రిగారనిరి. వారు తాళ్ళపాకవారి విషయమై చక్కఁగా దెలిచి చూపినారు. మన కందఱకును మాన్యులు. కాని మన నరసింగన్న వంటిముద్దుపేను 'నృసింహకవి' గాదేదని నా యనుమానము. ఆకవి పేరునకుఁ దగిన పెద్ద మనుష్యుఁడు. ఆయనకు విశిష్టాద్వైతము నాలుక కందినంత మనసున కందలేదు. మఱి నరసింగన్న కుటుంబము విష్ణుభక్తిని ప్రవర్తనలో నటించికొనుటకుఁ బ్రయత్నించినది. సాత్త్వికుఁడైన మనుష్యుఁడు సంకుసాల నృసింహకవి తిట్టినంత తిట్టుపరా నితర మతములను నిందింపలేదని నాయూహ. తాళ్ళపాకవారి రచన లన్నియు రాగిరేకులలో చెక్కింపఁబడినవి. ఆ 'చెక్కడపుఁ బని' యెన్ని జీవితములు జేసిన వ్యవసాయమో!- నేను వానిపై కుమ్ములపు దీరకగూడ మనకు లేదు.

(సశేషము)

1. రాధామాధవ మచ్యుతాంకితముగా రమ్యక్రియం జెప్పి — త  
న్మాధుర్యంబున కృష్ణరాయ విభుఁ గర్ణాటేశు మెప్పించి— (ఎల్లయ)

Source: A.P. Press Academy Website, Parisodhana Magazine 1954

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/